సాక్షి
అనకాపల్లి
ఆదివారం, 29, అక్టోబర్, 2023



ఈ- హుండీ పునరుద్ధరణ

సింహాచలం: సింహగిరిపై ఈ హుండీని పునరుద్ధరించారు. గోగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం ద్వారా హుండీ కానుకలు చెల్లించవచ్చు.



సాయి దివ్య జ్యోతి

విశాఖ: రాష్ట్ర యువజన సదస్సును శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు.



పంచామృతాభిషేకం

విశాఖ: వైభవ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో శనివారం సుప్రభాత సేవ, పంచామృతాభిషేక సేవ నిర్వహించారు.

న్యూస్‌రీల్

మహాజ్ఞాని మహర్షి వాల్మీకి



వాల్మీకి మహర్షి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

తుమ్మపాల: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో శనివారం ఘనంగా నివాళులర్పించారు. రవి పట్టాన్‌శెట్టి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా కుటుంబ వ్యవస్థ గొప్పతనం, అన్నదమ్ముల అనుబంధం, సమున్నతమైన గృహిణి వ్యక్తిత్వం వంటి అనేక అంశాలను ప్రజలకు తెలియజేశారని చెప్పారు. ఆయన సామాజిక వర్గాన్ని గుర్తించి, ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. వాల్మీకి బోయలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిని కె.రాజేశ్వరి, వాల్మీకి బోయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహాకావ్యాన్ని లిఖించి వాల్మీకి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, అధిరాజ్ సింగ్‌రాణా పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మురళీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పాత ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కృష్ణ చైతన్య తెలిపారు. పీఎంకేవీవై 4.0లో భాగంగా ప్లంబర్, ఆర్‌అండ్ ఏసీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. 10వ తరగతి, ఆపై స్థాయి చదువులు చదివి 30 ఏళ్ల వయసులోపు యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు.



ఉపమాకలో ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు



నూకాంబిక అమ్మవారి బాలాలయాన్ని మూసివేసిన ఆలయ సిబ్బంది

ఆలయాలకు చంద్ర గ్రహణం

నక్కపల్లి/ అనకాపల్లి టౌన్: చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాలోని ఆలయాలను మూసివేశారు. ఉపమాక వేంకటేశ్వరస్వామి, అనకాపల్లి నూకాంబిక, సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహ స్వామి తదితర ఆలయాల్లో సాయంత్రం నుంచి దర్శనాలను నిలిపివేశారు. ఆదివారం సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరిచి భక్తులకు దర్శనం కల్పిస్తామని ఉపమాక ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ చెప్పారు. అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయంలో దర్శనం నిలిపివేశారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో బండారు ప్రసాద్ చెప్పారు.



దీపారాధన

కశింకోటలోని హజరత్ సయ్యద్ అజీజ్ షా ఖాదరీ బాబా దర్గా వద్ద శనివారం సాయంత్రం చిరాగి (దీపారాధన) ఉత్సవం కనుల పండువలా జరిగింది. మూడు రోజులపాటు నిర్వహించిన ఉరుసు షరీఫ్ (చందనోత్సవాలు) చివరి రోజు దర్గా చుట్టూ ముస్లింలతోపాటు హిందువులు కూడా తమ కుటుంబాలతో హాజరై ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. ప్రార్థనలు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల నుంచి భక్తులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

- కశింకోట

ఆంధ్ర వైద్య కళాశాలకు శతాబ్ది వైభవం



జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు విడదల రజిని, అమర్‌నాథ్, ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు

ఆ చదువులమ్మ చెట్టు నీడలో ఎంతమంది వైద్యులు ఊపిరి పోసుకున్నారో.. వారు ఎంతమంది రోగులకు స్వస్థత చేకూర్చారో.. ఆచార్యులై ఎంతమంది శిష్యులు, ప్రశిష్యులను తయారు చేశారో. వందేళ్లంటే మాటలా! ప్రమాణాలకు పెట్టింది పేరుగా నిలిచిన ఆంధ్ర వైద్య కళాశాల నుంచి వచ్చి అద్భుతాలు సృష్టించిన లబ్ధ ప్రతిష్టులెందరో! వారంతా కదిలి వచ్చారు. తాము చదువుకున్న కళాశాల వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి విరాళాలతో నిర్మించిన భవనాలను ముఖ్యఅతిథులుగా హాజరైన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. -8లో

దశల వారీగా అనకాపల్లి అభివృద్ధి

- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ



మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

అనకాపల్లి టౌన్: జిల్లా కేంద్రం అనకాపల్లిని దశల వారీగా అభివృద్ధి చేయనున్నట్టు జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్‌వర్మ తెలిపారు. స్థానిక జోనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి జలగలమదుం జంక్షన్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకూ సెంటర్ లైటింగ్ పనులు, రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. సుంకరమెట్ట జంక్షన్ నుంచి శారద బ్రిడ్జి వరకూ బీటీ రోడ్డు ఫార్మేషన్, ఫుట్‌పాత్ పనులు, సెంట్రల్ మీడియం పనులు, నెహ్రూచౌక్ నుంచి గుండా జంక్షన్ వరకూ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నట్టు తెలిపారు. రాజుపాలెం జంక్షన్–వల్లూరు రోడ్డుకు ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ పి.రవికృష్ణంరాజు, జోనల్ కమిషనర్ సుర వెంకటరమణ పాల్గొన్నారు.

జనసేనలో భగ్గుమన్న విభేదాలు



పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు ఎదుటే వాగ్వాదం



గాయపడిన జనసేన కార్యకర్త చిరంజీవి

- పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎదుట బలప్రదర్శన
- కొట్లాటలో కార్యకర్తలకు గాయాలు

నర్సీపట్నం: జనసేన నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశంలో వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ముందే బలప్రదర్శనకు దిగారు. నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన సూర్యచంద్ర, అద్దేపల్లి గణేష్ వర్గం, నర్సీపట్నం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు పూడి చక్రవర్తి వర్గాల మధ్య గత కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు సమావేశానికి రాగానే రాజాన సూర్యచంద్ర నాయకత్వం వర్ధిల్లాలని అద్దేపల్లి గణేష్ వర్గీయులు నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలని పూడి చక్రవర్తి వర్గీయులు పోటా పోటీగా నినాదాలు చేశారు. దీంతో సమావేశమందిరం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. సమావేశానికి అనుకున్నంత స్థాయిలో కార్యకర్తలు రాకపోవడంతో ముందుగా మీడియాతో మాట్లాడారు. విలేకరులు వెళ్లిపోయిన తర్వాత అంతర్గత సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటికే కాక మీద ఉన్న సూర్యచంద్ర, చక్రవర్తి వర్గీయుల మధ్య వివాదం తారస్థాయికి చేరింది. రెండు వర్గాల మధ్య కొట్లాట జరగడంతో చక్రవర్తి వర్గీయులు ఇద్దరికి గాయాలయ్యాయి.

పార్టీ నిర్ణయమే శిరోధార్యం

పాయకరావుపేట: పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే టికెట్ జనసేనకే కేటాయించాలని పార్టీ నాయకుడు గెడ్డం బుజ్జి సహా పలువురు కోరారు. గతంలో టీడీపీకి పనిచేసి కష్టాలు, కేసులు పాలయ్యామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందరి అభిప్రాయాలను తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్నారు.

సామాజిక జైత్రయాత్ర

కార్మికవాడ.. జనవాడగా మారింది. బంతాట మైదానం జన సంద్రమైంది. వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు దారి పొడవునా అపూర్వ స్వాగతం లభించింది. సంక్షేమ ఫలాలు పొందిన వారంతా స్వచ్ఛందంగా కదిలివచ్చి రాష్ట్ర మంత్రులకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా సాగుతున్న పాలన మళ్లీ కావాలంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. బడుగు వర్గాలకు ప్రభుత్వం చేసిన మంచిని మంత్రులు వివరిస్తుంటే.. తమ బతుకుల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. మొత్తంగా ఉత్తరాంధ్రలో మూడో రోజు బస్సు యాత్రలో సామాజిక సాధికారత ప్రతిధ్వనించింది. బైపాస్ రోడ్డు నుంచి అంబేడ్కర్ కూడలి వరకు పోటెత్తిన అభిమానులతో జనసంద్రాన్ని తలపించింది.

– సాక్షి, విశాఖపట్నం/తగరపువలస



మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

- ప్రతిధ్వనించిన సామాజిక సాధికారత
- యాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- మళ్లీ జగనే కావాలి అంటూ నినాదాలు

భీమిలి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర.. వైఎస్సార్ సీపీ జైత్రయాత్రగా సాగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు భారీ ఎత్తున కదలివచ్చారు. ఉత్తరాంధ్రలో రెండు రోజుల యాత్రలో పాల్గొన్న జనసందోహం కన్నా ఎక్కువ ఉత్సాహంతో మూడో రోజు జరిగిన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఎండాడలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద బస్సు యాత్రను పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున, సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నాడు-నేడు' పనులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. తర్వాత ఆనందపురం మండలం బోయిపాలెం కూడలి నుంచి రెండు వేలకు పైగా బైక్‌లు, వందకు పైగా కార్లతో భారీ ర్యాలీ ప్రారంభమైంది. వీరంతా మంత్రుల ప్రయాణించిన బస్సును అనుసరించారు. ఆయా ప్రాంతాల్లో వాహన శ్రేణిపై ప్రజలు పూలవర్షం కురిపించారు. యాత్రకు అడుగడుగునా సంఘీభావం ప్రకటించారు. సామాజిక న్యాయ నిర్మాత వర్ధిల్లాలి.. జై జగన్' అన్న నినాదాలతో జాతీయ రహదారి ప్రతిధ్వనించింది. జాతీయ రహదారి మీదుగా సాగిన యాత్ర తగరపువలస చిట్టివలస బంతాట మైదానం వద్ద గల బహిరంగ సభ స్థలి వద్దకు చేరింది. వీరికి నియోజకవర్గంలోని మూడు మండలాల కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా స్వాగతం పలికారు. అక్కడ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి, బహిరంగ సభ వద్ద మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నేతలు నివాళర్పించారు. సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేతలు వివరించిన ప్రతిసారీ ప్రజలు ఆయనకు జేజేలు పలికారు. వైఎస్సార్ సీపీని 175 స్థానాల్లో గెలిపిస్తాం.. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటాం అంటూ ప్రజలు నినదించారు. అంతకు ముందు సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగపండు ఉష బృందంచే ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటం, డీజే, తీన్మార్, తప్పెటగుళ్ల వంటి కార్యక్రమాలు కార్యకర్తల్లో ఉత్సాహం నింపాయి. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు పిల్లా సుజాత, పిల్లి సుజాత, బొడ్డు అప్పలకొండమ్మ, కంఠిమహంతి అనూషా పట్నాయిక్, డబ్బీరు ప్రశాంతి. పేర్ల విజయచందర్, కార్పొరేటర్లు అక్కరమాని పద్మ, డి.ఏడుకొండలు, ముత్తంశెట్టి ప్రియాంక, లొడగల అప్పారావు, రెయ్యి వెంకటరమణ, ఉత్తరాంధ్ర ఎస్సీ విభాగం ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు.



బహిరంగ సభకు హాజరైన జనసందోహం



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

2024లో జగనే సీఎం



తగరపువలస: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన చిట్టివలసలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉప ముఖ్యమంత్రుల పదవులిచ్చి సామాజిక న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. సామాజిక బస్సు యాత్రకు స్పందన లేదని కొన్ని పత్రికలు కూస్తున్న కారుకూతలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తుందన్న వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ దగ్గర నుంచి పార్టీని, సైకిల్ గుర్తును లాక్కొన్న చంద్రబాబు ఎన్ని వ్యవస్థలను మేనేజ్ చేశారో అందరికీ తెలుసన్నారు. తప్పు చేయబట్టే చంద్రబాబు జైలులో ఉన్నాడన్నారు.

జగన్ నాయకత్వంలోనే సామాజిక న్యాయం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్రంలో సామాజిక న్యాయం జరుగుతోంది. ఆయన అధికారంలోకి వచ్చాకే సమసమాజ స్థాపన సాధ్యమైంది. రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలవుతోంది. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చెప్పింది చేశామని చెప్పడానికే సామాజిక బస్సు యాత్ర చేపడుతున్నాం. జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో ఆర్థిక స్థితిగతులు ఎంతో మెరుగయ్యాయి. అందుకే రాష్ట్రంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. మళ్లీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారు.

–బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి

క్లుప్తంగా

'సామాజిక సాధికార' సభకు స్థల పరిశీలన

- రెండు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల: సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 2వ తేదీన మాడుగులలో నిర్వహించనున్న బహిరంగ సభకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శనివారం స్థల పరిశీలన చేశారు. ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి మాడుగుల వెళ్లే రహదారిలో గల కోట్నాల ఈశ్వరావుకు చెందిన ఖాళీ స్థలం, ఘాట్‌రోడ్డు నుంచి పాడేరు వెళ్లే రహదారిలో టి.వి.రెడ్డికి చెందిన స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ సీఎం వెంట స్థానిక ఎంపీపీ రామధర్మజ, వైఎస్సార్‌సీపీ మాడుగుల పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి పెరుమాళ్ల వెంకటరావు, ఎస్‌ఐ దామోదర్‌నాయుడు ఉన్నారు.

ఆంధ్ర వైద్య కళాశాలకు శతాబ్ది వైభవం

- మిన్నంటిన సంబరాలు
- ఉపరాష్ట్రపతి రాకతో సందడి వాతావరణం
- ఏఎంసీ నుంచి బీచ్‌రోడ్డు వరకు వైద్యుల కోలాహలం



పైలాన్ ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్కర్, గవర్నర్ నజీర్, మంత్రులు విడదల రజని, గుడివాడ, అమర్‌నాథ్

మహరాణిపేట/గోపాలపట్నం: ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ) శతాబ్ది ఉత్సవాల సందడితో నగరం మురిసింది. భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్ రాకతో ఏఎంసీ వందేళ్ల సంరంభానికి మరింత శోభ చేకూరింది. వైద్య కళాశాల నుంచి బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలు వరకూ ఎటు చూసినా వైద్యుల కోలాహలం కనిపించింది. మొత్తంగా ఏఎంసీ వందేళ్ల ఉత్సవాలు మిన్నంటాయి. భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, కలెక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఏఎంసీకి చేరుకున్న ఉపరాష్ట్రపతి ముందుగా మొక్కలు నాటారు. తర్వాత కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. పైలాన్‌లోని చిత్రాల వివరాలను మంత్రి విడదల రజని ఆయనకు వివరించారు. పూర్వ విద్యార్థుల విరాళాలు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఏఎంసీ చారిత్రక ఘట్టాలతో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. అక్కడి నుంచి బీచ్‌రోడ్డు మార్గంలో ఏయూ కన్వెన్షన్ హాలుకు చేరుకున్నారు. మార్గం మధ్యలో బీచ్ అందాలను తిలకించిన ఆయన మంత్రముగ్ధులయ్యారు. కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన శతాబ్ది వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయనతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, విడదల రజని పాల్గొన్నారు.

విశాఖ అద్భుత నగరం

ఈ సందర్భంగా ఏఎంసీ ఖ్యాతిని ఉపరాష్ట్రపతి కొనియాడారు. విశాఖ అద్భుతమైన నగరమని ప్రశంసించారు. వేలాది మంది వైద్యులను అందించిన ఏఎంసీ మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వైద్య సేవల కోసం ప్రజలు ఆస్పత్రికి రాకుండా.. సంపూర్ణ వైద్యాన్నందించే కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకున్న ఉపరాష్ట్రపతి అక్కడ కాసేపు విశ్రమించారు. అనంతరం ఢిల్లీకి ప్రత్యేక విమానంలో పయనమయ్యారు. కార్యక్రమాల్లో ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, డా.బి.వి.సత్యవతి, జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్, రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఏఎంసీ ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు డా.రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర వైద్య కళాశాలలో చదువుకుని దేశ, విదేశాల్లో స్థిరపడ్డ వైద్యులు, వైద్య విద్యార్థులు ఈ వందేళ్ల ఉత్సవాలకు తరలివచ్చారు.

క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా

అనకాపల్లిటౌన్ : క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, సైబర్ క్రైం మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. తమ కార్యాలయంలో జిల్లా పోలీసుల నెలవారీ నేర సమీక్ష సమావేశంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచకప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలను సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఆశ చూపి బెట్టింగ్‌లకు ప్రేరేపిస్తున్నాయని, దీనివల్ల యువత ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గేమింగ్ యాప్‌లు, పార్ట్ టైమ్ జాబ్‌లు, టాస్క్‌లు పూర్తి చేయాలని లింక్ పంపించి క్లిక్ చేయాలని సూచించే సైబర్ క్రైం మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. చోరీలు, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి బెయిల్‌పై వచ్చిన నిందితుల మీద ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నేరస్తులను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పట్టుకుని అరెస్టు చేయాలన్నారు. గస్తీ తిరిగే పోలీసు సిబ్బంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా సేకరించి సరిపోల్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన 40 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు, రివార్డ్‌లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, క్రైం ఎస్పీ పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరులకు నివాళిగా రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ తదితర పోలీసు అధికారులు

అనకాపల్లి టౌన్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్ర భవనంలో శనివారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్పీ కె.వి. మురళీకృష్ణ, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా సహా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, అంతర్గత భద్రతకు పోలీసుశాఖ శక్తివంచన లేకుండా పనిచేస్తూ అమరులైన పోలీసు సిబ్బంది స్మృత్యర్థం రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్తదానం చేయడం వల్ల గుండెపోటు, క్యాన్సర్ తదితర వాటినుంచి రక్షణ లభిస్తుందని చెప్పారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ బ్లడ్‌బ్యాంక్ వైద్యుడు రాజ్‌ప్రేమ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) బి.విజయభాస్కర్, డీఎంహెచ్‌వో ఎ.హేమంత్, బ్లడ్ డోనేషన్ క్యాంప్ జిల్లా నోడల్ అధికారి బాలాజీ పాల్గొన్నారు.

THE ANAKAPALLE V.V.RAMANA CO-OP SUGARS LTD., W-41
(Under Liquidation)
Thummapala, Anakapalli dt, Andhrapradesh 531032. E-mail: akpsugarsthummapala@gmail.com

e- AUCTION TENDER NOTICE

e- auction shall be conducted on 04-11-2023 between 12.30 PM till 17.30 P.M., through AP - e procurement portal (Konugolu Portal) for sale of 70 quintals of S-30 sugar produced by the AVVRCS Ltd Sugar Factory, Thummapala during 2018-19 season. The interested Sugar Buyers can go through AP e-Procurement (Konugolu portal) Konugolu.ap.gov.in for terms and conditions. Pl Note that all applicable taxes will be collected as per rules vogue in addition to material cost. **Auction id: no. 23249**

Further details : Contact 85230 22724/93477 69714/92901 27797

Place: THUMMAPALA
Date : 28.10.2023

Sd/- **Managing Director**

చిన్నారిని చిదిమేసిన లారీ



బాలిక మృతదేహం వద్ద రోదిస్తున్న తండ్రి

పాయకరావుపేట : జాతీయ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో బాలిక మృతి చెందినట్టు ఎస్‌ఐ ఎస్.రమేష్ తెలిపారు. శనివారం జరిగిన విషాద ఘటన వివరాలివి. ఒడిశా రాష్ట్రం గుడియాల గ్రామానికి చెందిన నీలకంఠ నహక్ అనే వ్యక్తి కూలి పని కోసం స్వ గ్రామం నుంచి బైక్‌పై తన భార్య, కుమార్తెతో బయలుదేరాడు. ఏలూరులో గల స్వర్ణలత దారాల ఫ్యాక్టరీలో పనిచేయడం కోసం వెళ్తున్నారు. జాతీయ రహదారిపై బైక్ పక్కన నిలుపుదల చేసి మంచినీరు తాగుతుండగా అదే సమయంలో అతివేగంగా ప్రయాణిస్తున్న లారీ ఆ బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్ మీద కూర్చున్న అతని కుమార్తె మమ్మిల్ని (6) బైక్ పై నుంచి ఎగిరిపడి లారీ కిందపడింది. బాలిక తలభాగం, చేతిభాగం చితికిపోయి మరణించింది. బాలిక మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

కారు ఢీకొని ఒకరి మృతి

కొంకోట : నరసింగబిల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. అదనపు ఎస్‌ఐ జె.నాగేశ్వరరావు శనివారం అందించిన వివరాలివి. శుక్రవారం రాత్రి యలమంచిలి నుంచి అనకాపల్లి వైపు వస్తున్న కారు నడిచి వెళుతున్న వియ్యపు కృష్ణ(47)ను బలంగా ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు ఏఎస్‌ఐ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మేకలు మేపుకొంటూ జీవనం సాగిస్తున్న కృష్ణ మృతితో ఆ కుటుంబం విషాద సాగరంలో మునిగిపోయింది.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



మృతుడు జగన్‌కుమార్

చోడవరం రూరల్: పరీక్షల్లో కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయిన కారణంగా మనస్థాపంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఎస్. కుమారి ఫిర్యాదు మేరకు చోడవరం ఎస్‌ఐ బి.అప్పలనాయుడు తెలిపిన వివరాలివి. లక్ష్మీపురం గ్రామానికి చెందిన శిరిశోళ్ల జగన్‌కుమార్((22) ఓ ప్రైవేటు కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. ఇటీవల ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో మానసికంగా కుంగిపోయాడు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లి బెడ్‌షీటుతో ఫ్యానుకు ఉరివేసుకున్నాడు. శనివారం ఉదయం అతడు మృతి చెంది ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఆస్పత్రికి తరలించామన్నారు.

క్లుప్తంగా

అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో సమస్యలు

అనకాపల్లిటౌన్: ప్రజా రవాణాశాఖ(ఆర్టీసీ) జోన్-1(విజయనగరం) పరిధిలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ ఆర్గ నైజింగ్ కార్యదర్శి కె.ఎస్.కుమార్ కోరారు. జోనల్ కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న రిలేనిరాహార దీక్షల్లో భాగంగా రెండో రోజు శనివారం స్థానిక డిపోవద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు ఏకపక్ష విధానాలతో ఉద్యమం చేయవలసి వస్తోందని తెలిపారు. ఎం.వి.ఎస్.కె.ఎ.వర్మ, బీఆర్.బాబు, రామారావు, ఎం.వి.ఎ.రావు, డి.ఆనంద్, పీజీ.లక్ష్మి, డి.ఎస్.లక్ష్మి, కె.సంతోషి పాల్గొన్నారు. వీరికి డిపో అధ్యక్షుడు ఎఎస్.రావు, కార్యదర్శి విఆర్ఎస్ఎస్ రావు, నాయకులు ఎస్.కుమార్, ఆర్ఎస్ఆర్.మూర్తి, ఎంఎస్.వాసు, కెఎస్‌వి.రమేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వాల్మీకి మహర్షి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆదినారాయణ తదితరులు

అనకాపల్లిటౌన్ : స్థానిక సుంకరమెట్ట జంక్షన్ వాల్మీకి బోయ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి ఉత్తరాంధ్ర వాల్మీకి బోయ కన్వీనర్ అనపర్తి ఆదినారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదికవి వాల్మీకి రామాయణం సృష్టికర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తాడి రవి, అనపర్తి శ్రీనివాసరావు, తాడి కోటేశ్వరరావు, రాజేశ్వరరావు, మైపాలి రాజు, నాయుడు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు దసరా బోనస్

కశింకోట: మండలంలోని మూడు గ్రామాల్లో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో పాలు సరఫరా చేసిన పాడి రైతులకు దసరా బోనస్ చెల్లించినట్లు కశింకోట పశు వైద్యాధికారి ఆల్ఫోన్సా జార్జ్ శనివారం తెలిపారు. కొత్తపల్లి, బుచ్చియ్యపేట, తేగాడ గ్రామాల్లోని 90 మంది రైతులకు రూ.1.06,242 దసరా బోనస్ మంజూరు అయిందని తెలిపారు. లీటరు పాలకు 0.50 పైసలు వంతున ప్రోత్సాహకంగా బోనస్ నగదును లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు.

అనకాపల్లి సినిమాలు

టైగర్ నాగేశ్వరరావు : రాజా
లియో :సత్యనారాయణస్క్రీన్-1
చిన్నా :సత్యనారాయణస్క్రీన్-2
భగవంత్ కేసరి : షిర్డిసాయి
టైగర్ నాగేశ్వరరావు : పర్తిసాయి
గణపథ్(తెలుగు) : వెంకటేశ్వర
ఓటు చాలా విలువైనది (ఉ॥ మ॥)
ధీమహి (ఫస్ట్ షో, సెకండ్ షో) : శ్రీసత్య
భగవంత్ కేసరి : రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 1,475 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	4,390	4,900
మొదటి రకం	3,750	4,380
రెండో రకం	3,520	4,100
మూడోరకం	3,000	3,510

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 38 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-11 యూనిట్లు, ఎ నెగిటివ్-2 యూనిట్లు, బి పాజిటివ్-6 యూనిట్లు, బి నెగిటివ్-2 యూనిట్లు, ఒ పాజిటివ్-14 యూనిట్లు, ఏబీ పాజిటివ్-3 యూనిట్ల శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి యు.లోకేష్(ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 367 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 331 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

స్పెషలిస్ట్ వైద్యులతో.. ప్రత్యేక వైద్యం

పేదల ప్రభుత్వంగా మన్ననలు పొందిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజారోగ్యం పట్ల తనకు గల చిత్తశుద్ధిని నిరూపించుకుంటోంది. ఈ శిబిరాలకు స్పెషలిస్ట్ వైద్యులు హాజరై ప్రజలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అవసరమైన మందులు అందజేస్తూ.. మరింత మెరుగైన చికిత్స అవసరమైన వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం సిఫారసు చేస్తున్నారు. శిబిరాల్లో అందుతున్న సేవల పట్ల గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి సేవాతత్పరతను ఎంతగానో కొనియాడుతున్నారు.



రాజుపాలెం శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న కార్పొరేటర్ నీలిమ

- రాజుపాలెం, వెంకుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నిర్వహణ
- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు



రాజుపాలెంలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న 80వ వార్డు కార్పొరేటర్ నీలిమ, దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : ప్రజల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. జీవీఎంసీ విలీన గ్రామమైన రాజుపాలెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రజలంతా శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వారి ఆరోగ్య సమస్యలు తెలియజేయాలన్నారు. సిరసపల్లిలో కొత్తగా వైద్యాధికారిని ప్రభుత్వం నియమించిందన్నారు. చైల్డ్ అండ్ ఉమెన్ డెవలప్‌మెంట్ కింద ఆరోగ్య సురక్ష శిబిరాల పరిశీలకురాలిగా ప్రభావతిని నియమించినట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్యులు, దంత వైద్యులు, ఎముకల వైద్యులు.. ఇలా అన్ని విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ఈ శిబిరాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని వైద్యులు సూచించిన ఆస్పత్రులకు పంపిస్తున్నామని తెలిపారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలో కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలు వైద్యం పొందినట్లుగానే ఆరోగ్యశ్రీ లోనూ వైద్యం అందేలా జగనన్న చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో గతంలో 1045 వ్యాధులకే మాత్రమే చికిత్సలుంటే ఆ సంఖ్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 3050 వరకు పెంపొందించారని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో పార్టీ 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కర్, నేతలు గొల్లవిల్లి నర్సింగరావు, కసిరెడ్డి సత్యారావు, చిరంజీవి, కోరిబిల్లి ఆరుద్ర, కంటి త్రినాథ్, స్పెషలిస్టు వైద్యులు, సీడీపీవో కె.ప్రభావతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

సురక్షతో మెరుగైన వైద్యం



వెంకుపాలెంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ సూరిబాబు



వెంకుపాలెం శిబిరంలో ఫార్మసీ కౌంటర్ వద్ద మందులు తీసుకుంటున్న రోగులు

అనకాపల్లి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని ఏపీ ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. తగరంపూడి పీహెచ్‌సీ పరిధి వెంకుపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వారు మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్య సేవలు, వసతులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. రోగులకు మందుల కిట్లు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి.నరసింహారావు, ఎంఈవో చిట్టిబాబు, ఈవోపీఆర్డీ కె.ధర్మారావు, బాదపు తాతారావు, వెంకుపాలెం, సీతానగరం, సీతయ్యపేట సర్పంచ్‌లు రాపేటి నాగేశ్వరరావు, సుంకర చంటి, బి.ధనలక్ష్మి, ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు, వైద్యులు తగరంపూడి ఎంపీహెచ్‌ఈవో పి.సన్యాసిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ



ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

కశింకోట: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో స్థానిక సెయింట్ జాన్స్ స్కూలుకు చెందిన సీహెచ్. జ్యోతి స్వరూప్ బాలుర విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాడు. ఇటీవల చిత్తూరులో ఈ పోటీలు జరిగాయి. అలాగే బాలికల విభాగంలో ఎస్.భువన ప్రియ 5వ స్థానం పొందారు. వీరిని స్కూల్ కరస్పాండెంటు బత్తుల అనూరాధ, ప్రిన్సిపాల్ టి.షాజిది, ఉపాధ్యాయ బృందం శనివారం అభినందించారు.

పంట జాబితాను సరిచూసుకోండి

అనకాపల్లి రూరల్ : మండలంలోని తుమ్మపాల పంచాయతీలో శనివారం ఈ క్రాప్ సోషల్ ఆడిట్ సమావేశం జరిగింది. మండల వ్యవసాయాధికారి పీయూబీపీ రంగాచారి మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న రైతులంతా నమోదు చేయించుకున్న ఈ పంట జాబితాల్లో వివరాలను సరి చూసుకోవాలని సూచించారు. ఈ నెల 29తో జాబితాల్లో వివరాల సోషల్ ఆడిట్‌కు గడువు పూర్తవుతుందన్నారు. ఈ పంట నమోదు వల్ల రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు , రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు, నష్టపరిహారం, రైతు భరోసా, పీఎం కిసాన్ తదితర పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి.రామకష్ణ, మనీషా, పి.జానకి, ఎంపీటీసీ పన్నీరు వెంకటలక్ష్మి, వార్డు సభ్యుడు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు కోసం ఐక్య ఉద్యమం



రౌండ్ టేబుల్ సమావేశంలో నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

అనకాపల్లి రూరల్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవనంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎఫ్‌డీఎస్ నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రుల పోరాట ఫలితంగా వచ్చిందని, 32 మంది పోరాట యోధులు అసువులు బాసారని చెప్పారు. అటువంటి స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలన్న కేంద్ర నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అదే విధంగా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం నవంబర్ 8న విద్యాసంస్థల బంద్ తలపెట్టామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రమణ, ఎస్.నాగరమణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివాజీ, ఎస్‌వీ నాయుడు, ఫణీంద్రకుమార్, రాజు, భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

సీల్ చేసిన క్వార్టర్స్‌లో వస్తువులు చోరీ

అనకాపల్లిటౌన్ : జీవీఎంసీ సీల్ చేసిన క్వార్టర్స్‌లో వస్తువులు చోరీకి గురైనట్లు పట్టణ పోలీస్‌లకు శనివారం ఫిర్యాదు అందింది. క్రైం ఎస్ఐ సింహాచలం కథనం మేరకు వివరాలు.. గుండాల జంక్షన్ జీవీఎంసీ క్వార్టర్స్‌లో టీవీ, జీవీఎంసీ కార్యాలయానికి చెందిన వస్తువులు క్వార్టర్‌లో ఉంచి సీల్ (తాళం వేసి) చేశామన్నారు. ఈ నెల 25న గుర్తు తెలియని వ్యక్తులు తాళం కప్పను తొలగించి, వస్తువులు చోరీ చేసినట్లు జీవీఎంసీ ఈఈ చిరంజీవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

జిల్లాలో వెల్ఫేర్ కార్యాలయం ఏర్పాటుకు కృషి



విశాఖ జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి జి.సత్యానందంతో మాజీ సైనికులు

అనకాపల్లిటౌన్: కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం, క్యాంటీన్, ఆస్పత్రి ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని విశాఖ జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి జి.సత్యానందం తెలిపారు. స్థానిక నెహ్రూచౌక్ వద్ద ఓ భవనంలో జిల్లా మాజీసైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు అగ్గాల హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30మందికి సైనిక్ డిపెండెంట్ కార్డులు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాలో సైనికుల సమస్యలు తెలుసుకునేందుకు నెలకు రెండు సార్లు సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సోల్జర్ బోర్డుస్టాఫ్ సూపరింటెండెంట్లు కృష్ణారావు, శ్రావణ్‌కుమార్, గౌరీశ్రీనివాస్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యారావు, కెప్టెన్ కె.వి.రమణ, బలిజపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నూకప్పారావు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లిటౌన్ : ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మిందిలోని మంత్రి స్వగృహంలో ఆరోగ్యశ్రీ వర్తించని బాదంపూడి నూకప్పారావు కుటుంబ సభ్యులకు కీళ్ల ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ. లక్షా 40 వేల చెక్కును శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి గవరపాలెం రజక కాలనీకి చెందిన బాదంపూడి నూకప్పారావు కీళ్ల సమస్యతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. దాంతో ఆయన కుటుంబ సభ్యులకు చెక్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి దేవాలయం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, భోగలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వెదురు కర్రలను అక్రమంగా తరలిస్తున్న వ్యాన్ సీజ్

దేవరాపల్లి: మండలంలోని వాలాబు సమీపంలోని రిజర్వు ఫారెస్టు నుంచి దేవరాపల్లికి అక్రమంగా వెదురు కర్రలను తరలిస్తున్న వ్యాన్‌ను ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్క్వాడ్ డీఎఫ్‌వో ఎం.సోమసుందరం, స్క్వాడ్ రేంజర్ డి.గంగరాజు గురువారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఈ విషయాన్ని స్క్వాడ్ రేంజర్ గంగరాజు శనివారం విలేకరులకు తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు దేవరాపల్లి సమీపంలో మాటు వేశామన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వచ్చిన వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో 610 వెదురు కర్రలు అక్రమంగా తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. వ్యాన్‌ను సీజ్ చేశామని, వెదురు కర్రలు కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు వ్యాన్ యజమాని, డ్రైవర్‌పై నమోదు చేస్తామని తెలిపారు.

ప్రోగ్రామింగ్ సమస్యలపై గ్లోబల్ ఛాలెంజ్ పోటీలు



ఐఈఈఈ ఎక్స్‌ట్రీమ్-17.0 గ్లోబల్ చాలెంజ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్న దాడి రత్నాకర్

తుమ్మపాల: ఐఈఈఈ ఎక్స్‌ట్రీమ్-17.0 24 గంటల గ్లోబల్ చాలెంజ్ ప్రోగ్రామ్‌ను డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ప్రారంభించారు. డైట్ కళాశాలలో శనివారం నుంచి ఆదివారం వరకు జరిగే ఈ గ్లోబల్ చాలెంజ్ 17.0 కార్యక్రమంలో విద్యార్థి బృందాలు ప్రపంచవ్యాప్తంగా పాల్గొంటాయని ఆయన అన్నారు. ఐఈఈఈ ప్రోగ్రామింగ్ సమస్యల సమితిని 24 గంటల వ్యవధిలో పరిష్కరించడానికి బృందాలు పోటీ పడతాయని, డైట్ కళాశాల తరపున 27 బృందాలు పాల్గొన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు అన్నారు. ప్రోగ్రామింగ్ సమస్యల పరిష్కారంపై కృషి చేసిన బృందాలకు పాయింట్‌లు ఇవ్వబడతాయన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా హయ్యర్ గ్రేడ్ ఐఈఈఈ సభ్యులు వ్యవహరిస్తారని కౌన్సిలర్ డా.పి.పూర్ణప్రియ, అకడమిక్ కోఆర్డినేటర్ కృష్ణనాగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ పార్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమంగా రుణాలు పొందిన వారిపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న సీపీఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

అనకాపల్లిటౌన్ : మండలంలో సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసిన వెలుగు, బ్యాంక్ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణ పోలీస్‌లకు శనివారం సీపీఎం, ఐద్వా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు, డీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఈ మోసానికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి డీడీ వరలక్ష్మి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, సభ్యులు జి.సుభాషిణి, నందిక నాగమణి, ఉపమాక లక్ష్మి తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు



పోలింగ్ బూత్ అధికారులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ ఎస్ఎస్‌వి శ్రీనివాస్‌నాయుడు

నాతవరం: కొత్త ఓటర్ల నమోదుకు నవంబర్, డిసెంబర్ నెలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాసనాయుడు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పోలింగ్ బూత్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేసే బాధ్యత పోలింగ్ బూత్‌లెవెల్ అధికారులపై ఉందన్నారు. కొత్త ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఓటర్ల జాబితా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, ఆర్ఐ హరి, కార్యాలయ సీనియర్ అసిస్టెంటు డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా బ్రహ్మోత్సవాలు



లలితా మహా త్రిపుర సుందరిగా రాజరాజేశ్వరీదేవి

సబ్బవరం: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం దేవీపురంలోని సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి క్షేత్రంలో దసరా బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజున సహస్రాక్షి అమ్మవారు పంచప్రేతాసనాసీనా లలితా మహా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అదేవిధంగా ఉదయం అమ్మవారి సన్నిధిలో లలితా సహస్ర నామావళి హోమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం రోజున ప్రతిష్ఠించిన కళశాల్లోని జలాలతో 9వ అంతస్తులోని బిందు స్థానంలోని సహస్రాక్షి అమ్మవారికి కలశాభిషేకం గావించి ఆహుతులైన భక్తుల సమక్షంలో పంచామృతాభిషేకం జరిపించారు. దివ్య మంగళహారతి అనంతరం నూతన వస్త్రాలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా శ్రీమేరులోని మహా కామేశ్వరునికి,మహా కామేశ్వరీ దేవికి వేద మంత్రాల నడుమ కనుల పండువగా కల్యాణం నిర్వహించారు.సాయంత్రం విశాఖపట్నంకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందంతో సంగీత గానామృత సభ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 15 రోజులు సేవలందించిన వలంటీర్స్‌ను గురుమాత అన్నపూర్ణమ్మ అభినందించారు.

టీటీడీ దృష్టికి రామగిరి ఆలయం దుస్థితి



రామగిరిలోని సీతారామచంద్రమూర్తి ఆలయాన్ని పరిశీలిస్తున్న టీటీడీ ఆలయ అధికారి శర్మ

మునగపాక : రామగిరిలోని సీతా రామచంద్రమూర్తి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ఏళ్ల తరబడి ఆలయం శిథిలావస్థకు గురైంది. దీంతో భక్తులు సీతా రామచంద్రమూర్తులను దర్శించుకునేందుకు అవస్థలు పడేవారు. సరైన నడక మార్గం లేక దర్శనాలకు వచ్చే వారు ఇబ్బందులు పడేవారు. ఏటా జనవరిలో కనుమ పండగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. వేలాదిగా భక్తులు పలు ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చి దర్శనాలు చేసుకుంటారు. ఇంత గుర్తింపు ఉన్న ఆలయం శిథిలావస్థకు గురికావడంతో భక్తులు ఆవేదనకు గురవుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి స్పందించారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆలయాధికారి శర్మ శనివారం రామగిరిలోని శిథిలావస్థకు గురైన సీతా రామచంద్రమూర్తి ఆలయాన్ని సందర్శించారు. స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని శర్మ స్థానికులకు తెలిపారు.

ఆర్‌వోఎఫ్ఆర్ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి



అటవీ, రెవెన్యూ అధికారులతో సమావేశమైన ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: ఆర్‌వోఎఫ్ఆర్ లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులకు సూచించారు. ఆర్‌వోఎఫ్ఆర్ పెండింగ్ దరఖాస్తులపై ఆర్డీవో రెవెన్యూ, అటవీ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వచ్చిన ఆర్‌వోఎఫ్ఆర్ దరఖాస్తులపై ఆరా తీశారు. ఆర్డీవో మాట్లాడుతూ లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా జాయింట్ యాక్షన్ సర్వే చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 25వ తేదీలోపు లబ్ధిదారులకు హక్కుపట్టాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. త్వరతగతిన ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో రాజారావు, ఐటీడీఏ ఆర్‌వోఎఫ్ఆర్ పర్యవేక్షణాధికారి ఈశ్వరరావు, రేంజర్ లక్ష్మీనర్సు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

అర్హులకు ఉచితంగా న్యాయ సహాయం

> అడిషనల్ జిల్లా జడ్జి రత్నకుమార్

కె.కోటపాడు : అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయనున్నట్టు చోడవరం 9వ అడిషనల్ జిల్లా జడ్జి కె.రత్నకుమార్ తెలిపారు. మండలంలో కె.కె.అగ్రహారంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతో పాటు ఏడాదికి రూ. 3లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీని సంప్రదిస్తే వారి కేసులను కోర్టులలో వాదించేందుకు లాయర్‌ను ఉచితంగా సమకూర్చనున్నట్టు తెలిపారు. లోక్ అదాలత్‌లతో ఇరువర్గాల వారి అంగీకారంతో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. కె.కె.అగ్రహారం గ్రామం ఇప్పటి వరకూ ఒక్క కేసు లేని గ్రామంగా పోలీసులు తెలిపారని చెప్పారు. మరో రెండు నెలల పాటు ఒక్క కేసు లేకుండా గ్రామం గుర్తింపు పొందితే విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తిచే గ్రామంలో సభను నిర్వహించి వివాదరహిత గ్రామంగా ప్రకటించేందుకు చర్యలను తీసుకుంటానన్నారు. చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.డేవిడ్ మాట్లాడుతూ ఖాళీ ప్రాంసరీ నోట్లపై సంతకాలు తీసుకోవడం మంచిది కాదని తెలిపారు. అనకాపల్లి ఆర్డీవో ఎ.జి.చిన్నికృష్ణ మాట్లాడుతూ కె.కె.అగ్రహారంలో సమగ్ర భూసర్వే ద్వారా వివాదాలు ఏమీ లేకుండా సర్వే చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్.అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పూజా సామగ్రి, సౌండ్ సిస్టం వితరణ



సౌండ్ సిస్టంను అందజేస్తున్న దిమిలి రాము, అయితి శివాజి

రావికమతం: కొత్తకోట దుర్గాదేవి ఆలయం, స్వామి అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన పలువురు భక్తులు పూజా సామగ్రి, సౌండ్ సిస్టంను అందజేశారు. వేమవరపు రమణ కుటుంబ సభ్యులు రూ.10 వేల విలువ గల వెండి నక్షత్ర హారతి ప్లేట్‌ను దుర్గాదేవి ఆలయానికి అందజేయగా, స్వామి అయ్యప్ప ఆలయానికి రూ.40 వేల విలువ గల సౌండ్ సిస్టంను ఆ గ్రామానికి చెందిన అయితి శివాజీ,దిమిలి రాము దంపతులు అందజేశారు. అదే ఆలయానికి ఉల్లూరి రాజు దంపతులు రూ.17 వేల విలువ గల ఇన్వెర్టర్‌ను అందజేశారు.